## వైభవంగా శ్రీ సత్యమ్మ తల్లి గ్రామోత్సవం

# ముగిసిన దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**పెన్ పవర్, కంభం అక్టోబర్ 13**

శ్రీ సత్యమ్మ తల్లి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు .శ్రీ సత్యమ్మ తల్లికి పూజలు చేసి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో అమ్మవారిని ఉంచి సాంప్రదాయ బద్ధంగా ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మేళ తాళాలు తప్పెట్లు విన్యాసాలతో ఊరేగింపు ఆధ్యాంతం భక్తి శ్రద్ధలతో సాగింది. మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. కనీవిని ఎరగని రీతిలో డీజే లు ఏర్పాటుచేసి సంప్రదాయ రీతిలో కన్నుల పండుగగా గ్రామోత్సవం చేయడం భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. 9 రోజులు జరిగిన ఉత్సవాలు ఆద్యంతం భక్తులకు వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది.



10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
గుంటూరు | పల్నాడు | తిరుపతి
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు



# తెలుగుతమ్ముళ్ల ధనదాహానికి ఆడ్డుకట్ట వేయలేరా?

## ప్రతి పనిలో 20శాతం కమీషన్ ఇవ్వాల్సిందే

## ఉపాధిహామీ పనులు యంత్రాలతో చేసినా సరే కమీషన్ ఇస్తేచాలు

## సర్పంచులూ.. కమీషన్ ఇవ్వకపోతే మీబిల్లులు పాస్ కావని ఆర్డర్!

## దిక్కుతోచని స్థితిలో అధికారులు


## జగన్ పాలనను మైమరిపిస్తోన్న నేటి తెలుగు తమ్ముళ్లు

**పలమనేరు అక్టోబరు 13, (పెన్ పవర్):**

నియోజకవర్గ పరిధి, వి.కోట మండలంలో తెలుగు తమ్ముళ్ళు రెచ్చిపోతున్నారు. అక్రమ సంపాదనకు తెరతీస్తున్నారు, అధికార అండతో ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఏపనికైనా కప్పం కట్టాల్సిందే అంటూ హుకుం జారీచేస్తున్నారు. ఉపాధిహామీ పథకం స్థానిక తెలుగుతమ్ముళ్లకు కాసుల వర్షం కురిపిస్తోంది. నిబంధనలు మేరకు మనుషులతో పనులు చేయాల్సిఉంది, అయితే యంత్రాలతో పట్టపగలే బహిరంగంగా పనులు చేస్తున్నారు. అనంతరం మనుషులతో మెరుగులు దిద్ది కూలీలతో పని చేసినట్టు బిల్లులు కాజేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధం అంటే అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. మండల స్థాయి గ్రామస్థాయి పార్టీ నాయకులకు 20శాతం కమిషన్ ఇస్తే చాలు ఎవరైనా పని చేసుకోవచ్చు,బిల్లు పెట్టించే బాధ్యత తెలుగుతమ్ముళ్లు భుజాన వేసుకుంటున్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో చేసిన పాతపనులకు సైతం కొత్తగా బిల్లులు పెట్టి భోంచేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. తెలుగు తమ్ముళ్ల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.నాయకుల ధనదాహానికి ప్రజాధనం బలవుతోంది. అక్రమాలను వెలికితీసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ప్రజలపై టీడీపీ నాయకులు దాడులకు, అక్రమ కేసులకు తెగబడుతున్నారు. మరోవైపు సర్పంచులు చేపట్టిన పనులకు సైతం బిల్లులు పెట్టుకోవాలంటే 20శాతం నాయకులకు కమిషన్ ఇచ్చుకోవాల్సిందే, లేకపోతే అధికారులకు చెప్పి బిల్లులు పాస్ కాకుండా అడ్డుకట్ట వేయిస్తారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకున్న సర్పంచుల అధికారాలను సైతం హరిస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పలువురు సర్పంచులు వాపోతున్నారు. ఇక చేసేదేమీ లేక కమిషన్ ఇచ్చి బిల్లులు పాస్ చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీల లోని నాయకులకు కార్యకర్తలకు మండల స్థాయి నాయకులు ఆదేశాలు చేస్తున్నారు. కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేందుకే పనులు చేయకనే పాత పనులకు బిల్లులు పెడుతూ జేబులు నింపుకుంటూ, ఈస్థాయిలో అక్రమాలకు పాల్పడడం ఎప్పుడూ చూడలేదని ప్రజల్లో చర్చ జరుగుతోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే భారీ స్థాయిలో అక్రమాలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.ఈ స్థాయిలో దోచుకుంటారని ప్రజలు ఊహించలేదని మాట్లాడు కుంటున్నారు.ఇంకా ఎలాంటి ఘోరాలు చూడాలోనని ప్రజలు గుసగుస లాడుతున్నారు. ప్రజాధనాన్ని అప్పనంగా దోచుకు తింటున్న తెలుగు తమ్ముళ్లను అడ్డుకట్ట వేసే వారు లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే పట్టించుకొని తెలుగు తమ్ముళ్లను అదుపులో పెట్టక పోతే తమ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళతామని కొంతమంది సర్పంచులు ఒక నిర్ణయానికి ఇప్పటికే వచ్చినట్లు తెలిసింది.

# స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చిన అంకమ్మతల్లి

## భక్తి పరవశంతో మునిగిన భక్తులు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 13**

కందుకూరులోని మహిమాన్విత గ్రామదేవత అంకమ్మ తల్లి శనివారం స్వర్ణాభరణాలతో నేత్రపర్వంగా దర్శనమివ్వడంతో భక్తులు తన్మయత్వంతో పులకించిపోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా అమ్మవారికి నూతనంగా బంగారు తాపడంతో తయారు చేయించిన మకరతోరణం, కిరీటం, తదితర స్వర్ణాభరణాలను తొలిసారి అలంకరించారు. స్వర్ణాభరణాల కోసం భక్తులు సమర్పించిన 330 గ్రాముల బంగారాన్ని వినియోగించారు. అమ్మవారిని వీక్షించి కటాక్షం కోసం భక్తులు విరివిగా అంకమ్మ తల్లి దేవాలయానికి తరలివచ్చారు. భక్తులు బంగారపు మెరిసిపోతున్న అంకమ్మ తల్లిని చూసి భక్తి పరవశంతో పులకించిపోయారు.

# విపత్తును అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 13**

అల్పపీడనం కారణంగా రానున్న రెండు రోజుల్లో తీవ్ర ఈదురు గాలులతో పాటు భారీ వర్షాలు పడే అవకాశం మెండుగా ఉన్నదని ఎలాంటి విపత్కర పరిస్థితి తలత్తినను రెవిన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో విపత్తును అధిగమించేలా కార్యాచరణ చేపట్టాలని కందుకూరు ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు సూచించారు. వీరికి తోడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా విపత్తు సమయంలో ప్రజలకు అండదండలుగా ఉండాలని కోరారు. ముందస్తు సూచనగా ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని, అధికారులు కూడా నిరంతరాయంగా విపత్తు సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా వ్యవహరించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షాలు దృష్ట్యా అత్యవసర సమావేశం

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**



రాబోయే మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు దృష్ట్యా నాగులుప్పలపాడు మండలంలో అత్యవసర సమావేశం మండల కేంద్రమైన నాగులుప్పలపాడు మండలం నందు ఏర్పాటు చేశారు.ప్రకాశం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారీయ ఉత్తర్వుల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి ప్రభావం వల్ల ప్రకాశం జిల్లాలో రాబోయే మూడు రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున వర్ష ప్రభావితమున్న 5 మండలాల్లో ముందస్తు చర్యలు చేపట్టవలనని అన్ని మండలాల్లో తాను స్వయంగా పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షిస్తానని కలెక్టర్ తమిమ్ అన్సారీయ మాట్లాడటం జరిగింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు ఆదివారం మధ్యాహ్నం నాగులుప్పలపాడు మండలంలో అన్ని రకాల డిపార్ట్మెంట్ సిబ్బందితో అత్యవసర రివ్యూ సమావేశం నిర్వహించినారు జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు పలు సూచనలు చేస్తూ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.తుఫాను వచ్చిన తర్వాత ఉపశమన చర్యలు చేయొచ్చని ఎవరు నిర్లక్ష్యంగా ఉండకూడదని ముందస్తు నష్ట నివారణ చర్యలు చేపట్టాలిని దీనికొరకు మండల,గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని దీనిలో భాగంగా అత్యవసరంగా చేయవలసిన పనులు బాధ్యతలు ఆయా సాకల వారికి అప్పగించారు. గర్భిణీలు,బాలింతలు, వృద్ధులు,బాలలు, దివ్యాంగులు,జబ్బులతో బాధపడేవారి జాబితా ఆయా శాఖలకు సంబంధించిన వారి వివరాలను సేకరించి తహసీల్దార్ కు ఇవ్వడం,పూరిల్లు,మట్టి ఇల్లు,శిధిలావస్థలో ఉండే ఇళ్లను గుర్తించి అందులో నివసించే వారి వివరాలు, తహసీల్దార్ కి తెలియపరచటం,భారీ వర్షాలు పడితే లోతట్టు ప్రాంతాల లో నివసించేవారినీ,పాత ఇల్లు, పూరిల్లలో నివసించేవారినీ తక్షణం షెల్టర్ హౌస్ ల్లోకి తరలించడానికి సిద్ధంగా ఉంచడం,అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించడానికి అవసరమయ్యే టార్చ్ లైట్,మైనపు వత్తులు,తాగునీరు,చిన్న పిల్లలకు అవసరమయ్యే పాలు,నిత్యావసరాలు సిద్ధంగా ఉంచుకునేలా ఆయా శాఖలకు చెందిన అధికారులను అప్రమత్తం గా ఉండాలని, గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకంగా తాగునీరు, పారిశుద్ధ్యం, గ్రామీణ రహదారులు, కల్వర్టులు వంటి విషయాల్లో అతి జాగ్రత్తతో ఉండాలని ఈ అత్యవసర సమావేశం నందు ఇంటి పన్నుల వసూళ్లు, నీటి వనరుల సంబంధించి క్లోరినేషన్ మరియు ట్యాంక్ క్లీనింగ్ రికార్డుల నిర్వహణ మరియు గ్రామ పంచాయతీ సంబంధించిన ఇతర పనులపై సూచనలు జిల్లా పంచాయతీ అధికారి ఇవ్వడం జరిగింది. ఈ రివ్యూ సమావేశం నందు డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. మహాలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా శాఖ,ఏఈ,ఆయా గ్రామల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది,శానిటేషన్ సిబ్బంది ఇతర అధికారులందరూ పాల్గొన్నారు.

# అనివేటి మండప నిర్మాణానికి విరాళాలు

**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 13**

కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ నిర్మాణం మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మొదటి దశ ఆలయ నిర్మాణం పూర్తి అయ్యి రెండవ దశ నిర్మాణం జరుగుతుంది. రెండవ దశ నిర్మాణంలో భాగంగా అనివేటి మండపానికి భక్తులు తమ వంతుగా విరాళాలు అందజేస్తున్నారు. పెద వెంకన్న పాలెం గ్రామస్తులు కృష్ణమునేని అనిల్ కుమార్ ధర్మ పత్ని అలేఖ్య, కుమారుడు ధ్రువ, కుమార్తె మయూక రూ. 25,116, మొగిలిచర్ల వాస్తవ్యులు అద్దంకి మాలకొండయ్య ధర్మపత్ని కమలమ్మ రూ. 5,116 విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకిఅమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మోదడుగు వెంకట నరసింహారావు మేడ మల్లికార్జున తదితరులున్నారు.



## అన్న క్యాంటీన్‌కు 10 వేలు విరాళం



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 13**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని పట్టణానికి చెందిన ముత్యాల రామయ్య మర్యాద పూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్బంగా అన్న క్యాంటిన్ నిర్వహణకు తన వంతు సహకారంగా రూ. 10 వేల రూపాయలు ఎమ్మెల్యే కు అందచేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే దాత ముత్యాల రామయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల బాలుడు, పవన్, ముత్యాల కిషోర్ తదితరులు పాల్గోన్నారు.

## దసరా శరణ్ నవరాత్రి ఉత్సవాలు





**దొనకొండ అక్టోబర్ 13 పెన్ పవర్**

మండల కేంద్రంలోని బ్రహ్మారావు పేటలో వేచేసి ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో దసరా శరణ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు ను ఏర్పాటు చేసి తొమ్మిది రోజులుగా అమ్మవారు వివిధ అవతార అలంకరణలలో దర్శనమిచ్చి 10వ రోజు విజయ దశమి పండుగ సందర్భగా శ్రీ రాజరాజేశ్వరీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చి అనుగ్రహించారు. పండగ సంద్భంగా గుళ్ళో ఉదయంనుంచి అమ్మవారు,అయ్యవారికి లఘున్యాస పూర్వక పంచామృతంలతో అభిషేకము,అమ్మవారికి విశేషంగా అధంగా, అష్టోత్తర,సహస్త్రణామలతో కుంకుమ అర్చనలు, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి ప్రీతికర తమలార్చన పూజలు సాయింత్రం శమీ వృక్షం పూజ,మంగళహారతులు,మహ మంత్రపుష్పంతో ఎంతో ఘనంగా ఆలయ అర్చకులు మార్తి. సాయి రామ అనిల్ శర్మ,మారుతి నందన్ శర్మ పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తితో భజనలు,మహిళలు కొలాటములు కార్యక్రమములు నిర్వహించారు. ఈ పూజ ఉభయ దాతలుగా ఆలయ ధర్మకర్త గాయం.మల్లేశ్వరి,భర్త గాయం.శ్రీనివాసరెడ్డి దంపతులు పూజ నిర్వహించారు.భక్తులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆనందంతో టపాసులు పేలూస్తు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి,అమ్మవారుల అనుగ్రహానికి పాత్రులైనారు.

## రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడు లోక్ నాయక్

**లోక్సత్తా నాయకులు మాలకొండరెడ్డి**



**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 13**

భారతదేశ రాజకీయ వ్యవస్థకు ఆదర్శప్రాయుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు సోషలిస్ట్ నాయకుడు లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ ప్రజా ప్రతినిధులకు రాజకీయ పార్టీ నాయకులకు ఆదర్శ ప్రాయుడని లోక్సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం మాలకొండ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ122వ జయంతి సందర్భముగా ఆయన మాట్లాడుతూ లోకనాయక్ జయప్రకాష్ నారాయణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేసి అప్పటి దేశ ప్రధాని కీర్తిశేషులు శ్రీమతి ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించి తదనంతరం భారతదేశంలో చేసి ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాడి జనతాపార్టీని ఏర్పాటు చేసి అధికారంలోకి తీసుకురావడంలో ఎనలేని కృషిచేసిన గొప్ప ప్రజాస్వామిక వాది ఆయన బీహార్ రాష్ట్రంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి బ్రహ్మచారిగా జీవితాంతం జీవించి అవినీతికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి ఒక ప్రజాస్వామిక భారతదేశాని నిర్మించాలని జీవితాంతం కృషి చేసిన గొప్ప త్యాగశీలి లోకనాయక్ జయప్రకాశ్ నారాయనరాయణ్ జీవితాన్ని భారతదేశ ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు ఆదర్శంగా తీసుకొని అవినీతి రహిత సోషలిస్ట్ సమాజాన్ని నిర్మించడానికి అందరూ కృషి చేయాలని కోరుతున్నాం.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

### ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో నియోజకవర్గం తుల తూగాలి

### విజయదశమి తో విజయం చేకూర్చాలి -ఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి







**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 13**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా అని గిద్దలూరుఎమ్మెల్యే ముత్తు ముల ఆశోక్ రెడ్డి పేర్కొన్నారు. దసరా మహోత్సవాలో శనివారంనాడు విజయదశమి నాడు ముత్తు ముల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో , అమ్మవారి ఆలయాల్లో ఆయాదేవతా మూర్తుల ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఆయా ఆలయాల్లో అశోక్ రెడ్డికి ఆలయ సంప్రదయాల ప్రకారం పూర్ణ కుంభ స్వాగతం పలికి పూజల అనంతరం ఆయాస్వామి వార్ల శేష వస్త్రాలు బహుకరించి వేదపండితుల వేదాసుశీస్సులు అందిచి వాహనంగా సత్కరించారు. పట్టణం లోని వెంకటేశ్వర స్వామి ఆలయం ,వీరన్నభావి సమ్మేపలోని కాలికాదేవి, శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి, అంకాలమ్మ ,ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ



ఆలయంలో ఆశోక్ రెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఈసందర్బంగా అశోకరెడ్డి మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణతో ఆదిపరాశక్తి గా నిలిచిన దుర్గమ్మ ప్రజలకు సదా స్ఫూర్తినిస్తుందన్నారు పురాణాల ప్రకారం లోకమాత, ఆదిపరాశక్తి మహిషాసురుని అంతమొందించింది విజయదశమి రోజునేనని అందుకే విజయదశమి రోజున విజయానికి స్ఫూర్తిగా నవరాత్రులు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ విజయదశమి ప్రజల జీవితాలలో కొత్త వెలుగులు నింపాలని, వర్షాలు సంవృద్ధిగా కురిసి పాడి పంటలతో రైతులు, ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆయన ఆకాంక్షించామన్నారు. భక్తి శ్రద్ధలతో, సంతోషంగా పండుగను మతసామరస్యంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఆశోక్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

## గిద్దలూరు పట్టణ ముస్లింల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సారే సమర్పణ

### మతసామరస్యానికి ప్రతీక అమ్మవారికి సారె





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 13**

గిద్దలూరు పట్టణ ముస్లీమ్ సోదరులు శనివారంనాడు శ్రీ వాసవికన్యకా పరమేశ్వరికి సారె సమర్పించారు . ఈకార్యక్రమానికి ముస్లీం మతపెద్దలు పెద్దఎత్తున తరలివచ్చారు .వారికి వాసవి ఆలయ కమిటీ సాధారస్వాగతం పలికింది ముస్లీమ్ సోదరులు సాంప్రదాయం గా అమ్మవారికి సారె సమర్పించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కుల మతాలకతీతంగా సమాజం లో అందరూ సమానత్వంగా సౌభ్రాతృత్వంగా సోదర భావం తబో మెలగాలని అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే సాంప్రదాయాన్ని భావితరాలకు చాటడానికి ఈ కార్యక్రమాన్ని చేస్తున్న ట్టుగా సున్ని జమయత్ అంజుమన్ కమిటి అధ్యక్షులు దూదేకుల హజరత్ తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గిద్దలూరు తాలూకా ప్రభుత్వ చీఫ్ ఖాజీ షేక్ నాయబ్ రసుల్ పాల్గొన్నారు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో కొండపేట గ్రామానికి చెందిన జమాల్ ఖాద్రీ గారు, నరవ బయినపల్లి గ్రామానికి చెందిన కౌలూరి కాసిం ఖాద్రీ గారు, కొండపేట గ్రామానికి చెందిన షేక్ ఖాసిం వలి ఖాద్రి గారు, గిద్దలూరు పట్టణం నికి చెందినా నాయబ్ ఖాజా ఖాద్రి, నబీ రాజా,పటాన్ షుకుర్ ఖాన్ , కౌన్సిలర్ చంద్రశేఖర్ , కౌన్సిలర్ నాగేశ్వరరావు, షేక్ జాఫర్ బై, నాగేంద్ర, సన్నీ, దస్తగిరి, గిద్దలూరు మద్దిలేటి, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బేస్తవారిపేట లో 3 మద్యం షాపులకు 86 దరఖాస్తులు

### అదృష్టం ఎవరిని వరిస్తుందో

### ఆసక్తిగా ఎదురుచూస్తున్నా పోటీ దారులు

**బెస్తవారిపేట, పెన్ పవర్ అక్టోబర్ 13:**

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి శ్రీకారం చుట్టాడంతో బేస్తవారిపేట మండలానికి మూడు వైన్ షాపులు కేటాయించారు. ఆ మద్యం షాపులకు ఎక్సైజ్ శాఖ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడంతో మూడు షాపులకు 86 దరఖాస్తులు వచ్చినట్లు సమాచారం. బెస్తవారిపేట మండలానికి చెందిన పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు వారి బంధువుల తరపున ఒక్కొక్కరు రెండు లక్షల రూపాయలు ప్రభుత్వానికి ఫీజు చెల్లించి టెండర్లలో పాల్గొన్నారు. దరఖాస్తు గడువు 12వ తేదీ సాయంత్రం 7 గంటలకు ముగియడంతో 86 దరఖాస్తులు వచ్చినట్లు స్థానికులు చర్చించుకుంటు న్నారు. బెస్తవారిపేటలో మండలంలో మూడు మద్యం దుకాణాలకు బేస్తవారిపేట పట్టణవాసులతోపాటు, రాచర్ల మండలం,పొదిలి మండలం, కంభం మండలాలకు చెందిన పలువురు నాయకులతోపాటు, ప్రభుత్వం ఉద్యోగులు వారి బంధువుల ద్వారా కొందరు దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. సోమవారం జిల్లా కేంద్రమైన ఒంగోలులో లాటరీ ద్వారా జిల్లా అధికారులు మూడు మద్యం షాపులకు లాటరీ తీయనున్నారు. 86 దరఖాస్తులలో లాటరీలో ఆ ముగ్గురికి ఎవరికి లాటరీ వరిస్తుందోనని ఉత్కంఠతో ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఈ లాటరీలో టిడిపి, వైసిపి నాయకులతోపాటు,ప్రభుత్వ ఉద్యోగస్తుల తరపున వారి బంధువులకు ఎవరికి షాపు తగిలిన సిండికేట్ గా బేస్తవారిపేట పట్టణ చెంది వారికి షాపులు వరించే విధంగా సిండికేట్ అవుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతుంది. మరి ఈ లాటరీలో 3 మద్యం షాపులు ఎవరి అదృష్టం ఉందో వేచి చూడాల్సి ఉంది.

## వైసిపి ప్రభుత్వం పంచాయతీలను దిష్టిబొమ్మలుగా మార్చారు

***కూటమి ప్రభుత్వం పల్లె దశ తిరిగేలా అభివృద్ధి పండుగ.***

***నేటి నుండి పల్లె పండగ ప్రారంభం***

***దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి***

**దర్శి, పెన్ పవర్ అక్టోబర్: 13**

వైసీపీ విధ్వంస పాలనలో పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యమయ్యాని .గడిచిన ఐదేళ్లకాలంలో గ్రామ సీమలన్నీ ఎడారిని తలపించాయన్నారు. కనీస అవసరాలకు నోచుకోక, గెలిచిన సర్పంచులు అభివృద్ధి చేయలేక, అనెక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పదిహేనో ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్తు బిల్లుల సాకుతో పక్కదారి పట్టించారని, గ్రామపంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం మింగేసిందన్నారు. చెత్తను కూడా తొలగించేందుకు నిధులు లేక పాలకవర్గాలు అలాగే వదిలేశాయని పేర్కొన్నారు. సర్పంచల నిధులను జగన్ లాగేసుకున్నారని, పంచాయతీలను దిష్టిబొమ్మలుగా మార్చారని వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహించనున్నారని. 13,324 గ్రామాల్లో ఒకేసారి పల్లెపండుగ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కనీస అవసరాలైన రోడ్లు, మురుగుకాలువలు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారం కానున్నాయని చెప్పారు. దీంతో పల్లెల రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు.



# బీసీ ఐక్యత భవన్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య

**కావలి: పెన్ పవర్ అక్టోబర్13**

బిసి ఐక్యత భవన్ బడుగు బలహీనవర్గాలకి అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య శనివారం పేర్కొన్నారు. స్థానిక కావలి కోపరేటివ్ కాలనీలో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఆయనతోపాటు బీసీ నేతలు,రాజకీయ పార్టీల నాయకులు నివాళులర్పించారు. అనంతరం మేళ తాళాలతో శంకు ధ్వనులతో జనరంజకంగా అక్కడ నుంచి పాదయాత్ర గా స్థానిక కోపరేటివ్ కాలనీలో ఏర్పాటు చేసిన నూతన బీసీ ఐక్యత భవన్ కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధయ్య మాట్లాడుతూ కావలి లో బీసీ ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం తన చేతుల మీదుగా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బీసీ ఐక్యత భవన్ నాయకులు బడుగు బలహీన వర్గాలకి అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉండాలని ఆయన కోరారు. బీసీలు రాజ్యాధికారం కోసం అందరు ఐకమత్యంగా కలిసి మెలిసి పోరాడాలని పదవులు గాని రాజ్యాధికారం కానీ బీసీలకు ఎవరు ఇవ్వరని ఎవరికి వారు స్వయంకృషితో పోరాటాలు చేసి సాధించుకోవాలని తాను ఎమ్మెల్సీగా ఎవరి అండదండలు లేకుండా స్వయంకృషితో అయ్యానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్వకేట్ పొట్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కావలి లో బిసి ఐక్యత భవన్ నూతన కార్యాలయం ప్రారంభం చేయడం చాలా సంతోషంగా ఉందని నాయకత్వం వహించేవారు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండాలని ఆయన కోరారు. బీసీ సమస్యలపై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ మధుబాబు నాయుడు మాట్లాడుతూ కాలేజీ లో చదువుకునే రోజుల్లో బీసీ స్నేహితులతో కలిసిమెలిసి పెరిగామని,బీసీలు కూడా ఉద్యోగం రాజకీయాల్లో ఎదగాలని ఆయన కోరారు. బీసీ ఐక్యత భవన్ కి పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటామని ఆయన అన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీలు కలిసి పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని దీనికోసం అందరూ కలిసి పోరాటాలు చేయాలని బీసీ ఐక్యత భవన్ కోసం వారి పోరాటాల్లో సలహాలు సూచనలు ఇస్తామని తమ మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన



బ్రహ్మానందం మాట్లాడుతూ కావలి బీసీ ఐక్యత భవన్ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాటలు చేయాలని ఆయన కోరారు.బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల కోసం బిసి ఐక్యత భవన్ ఏర్పాటు చేశామని బీసీలు ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. రాజ్యాధికారం కోసం బీసీలందరూ ఏకం అవ్వాలని అప్పుడే మనకి రాజ్యాధికారం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ,బీసీ ఐక్యత భవన్ గౌరవ అధ్యక్షుడు ఉరిటి గోవిందు,ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు , కార్యవర్గ సభ్యులు ఆవుల మంద శ్రీనివాసులు,ఆవుల శ్రీనివాసులు, కోదండపాణి, రమేష్, మధు,బీసీ ఉద్యోగ నేతలు,వివిధ రాజకీయ పార్టీ నేతలు భారీ స్థాయిలో ప్రజలు పాల్గొన్నారు.

# విజయదశమి పర్వదినాన స్వర్ణాభరణాలతో భక్తులకు దర్శనమిచ్చిన అంకమ్మ తల్లి











**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 13**

అమ్మవారి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడానికి మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి చేసిన కృషి అసామాన్యం. భక్తులు కలలో కూడా ఊహించని విధంగా అపురూపంగా అమ్మవారి ఆలయం రూపుదిద్దుకుంది. ఆలయ శిఖరాన స్వర్ణ కలిశాలు, అమ్మవారికి స్వర్ణాభరణాలు అన్నీ మహీధర్ రెడ్డి సంకల్ప బలంతో చేకూరినవే. శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి భక్తుల సహకరించాలని ఇచ్చిన ఒక పిలుపుతో మహీధర్ రెడ్డి పై ఉన్న నమ్మకంతో శ్రీ అంకమ్మ తల్లి పై ఉన్న భక్తితో భక్తులు కోట్లాది రూపాయలు విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. భక్తులు ఊహించిన దాని కంటే మిన్నగా శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణం నిర్మించి అంగరంగ వైభవంగా ప్రారంభించారు. శిల్పి శ్రీనివాస్ తన బృందంతో శ్రీ అంకమ్మ తల్లి దేవాలయాన్ని చిరకాలం గుర్తుండి పోయేలా నిర్మించారు. శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం నిర్మాణం కమిటీ సభ్యులు నిరంతరం శ్రీ అంకమ్మ తల్లి దేవాలయ నిర్మాణంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. అంకమ్మ తల్లి దేవాలయానికి అనుసంధానంగా రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టిన అనివేటి మండపం నిర్మాణం జరుగుతుంది. భక్తులు అనవేటి మండప నిర్మాణాన్ని కూడా తమ సహకారాన్ని అందజేస్తూనే ఉన్నారు. 3 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలనుకున్న 5 అంతస్తుల రాజగోపురం, ప్రహరీ గోడ,ఆలయ ఆవరణలో ఆహ్లాదకరమైన పచ్చదనం ఆధ్యాత్మికతలో ఓలలాడించేలా భక్తి సంగీతం వంటివి అన్ని సమకూరితే ఇంకా ఎంతో..ఎంతో అద్భుతంగా ఉంటుంది. మహీధర్ రెడ్డి సంకల్ప బలంతో అనివేటి మండపం త్వరలో పూర్తవుతుంది. అమ్మవారి దీవెనలతో మిగిలినవి కూడా కార్యరూపం దాల్చాలి అని భక్తులు కోరుతున్నారు.

## స్వామియే శరణం శరణం అయ్యప్ప




**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 13**

శబరిమల యాత్రలో వర్చువల్ క్యూ టికెట్ తప్పనిసరి చేయడం జరిగినది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తి రాజా మాట్లాడుతూ నవంబర్ 16వ తేదీ నుండి ప్రారంభమవుతున్న మండల పూజలు మరియు మకర విలకు పూజల కోసం శబరిమల ఆలయం నవంబర్ 16వ తారీఖున తెరవబడుతున్నది అయితే అక్కడి ప్రభుత్వం దర్శనమునకు వర్చువల్ క్యూ టికెట్స్ రోజుకు 80000 కి పరిమితం చేసింది స్పాట్ బుకింగ్ ఎక్కడ కూడా లేకుండా కేవలం వర్చువల్ క్యూ టికెట్స్ ను మాత్రమే అమలు చేయడం జరుగుతున్నది. దీని ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి స్వాములకు ఈ విషయాలు తెలియక నేరుగా శబరిమలకు వెళ్లడం జరుగుతుంది కాబట్టి గత సంవత్సరం అమలు పరిచిన విధంగానే స్పాట్ బుకింగ్ .ఈ సంవత్సరం కూడా అమలు చేయాలని శ్రీ అయ్యప్ప సేవా సమితి పామూరు వారి తరపున కోరడం జరుగుతున్నది పంబ నీలక్కల్ మరియు ఏరుమేయాలి ప్రాంతాలలో స్పాట్ బుకింగ్ అమలు చేస్తే వర్చువల్ క్యూ టికెట్స్ లేకుండా వచ్చినటువంటి స్వాములు ఆ ప్రదేశంలో స్పాట్ బుకింగ్ చేసుకుని దర్శనమునకు వెళ్లడం జరుగుతుంది కాబట్టి అక్కడి ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి వర్చువల్ కి టికెట్స్‌తో పాటుగా స్పాట్ బుకింగ్ అని కూడా అమలు చేయవలసిందిగా కోరుతున్నాము.

# చీరాలలో నేటి నుండి అందు బాటులో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ వైద్య సేవలు

## చీరాలలో అపోలో హాస్పిటల్ వైద్య సేవలు





**చీరాల, అక్టోబర్ 13, పెన్ పవర్**

జనరల్ మెడిసిన్ మొదలు ట్రామా, క్రిటికల్ కేర్ వరకు, అన్ని వైద్య విభాగాల లో, అపోలో హాస్పిటల్ ప్రమా ణాలతో.. మాణిక్యమ్మ హాస్పి టల్ సౌజన్యంతో, అన్ని రకాల వైద్య సేవలను ఈ నెల 14వ తేది నుండి అందజేస్తున్నట్లు, చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పి టల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రము ఖ జనరల్ సర్జన్ డాక్టర్ డి.రవి కిరణ్ తెలిపారు. అపోలో స్పె క్ట్రా హాస్పిటల్ (రవి నర్సింగ్ హోమ్ ఆవరణ)వైద్య సేవల ప్రారంభోత్సవ సందర్భాన్ని పు రస్కరించుకొని,హాస్పిటల్ ఆవ రణలో, హాస్పిటల్ యం.డి. ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ డి. రవికిరణ్, ప్రముఖ గైనకా లజిస్ట్ డాక్టర్ డి. నిరుపమ లు వైద్య సేవల ప్రారంభోత్సవ వివరాలను వెల్లడించారు. చీరాలలో మాణిక్యమ్మ హాస్పి టల్(రవి నర్సింగ్ హోమ్) విశే షంగా అందిస్తున్న సేవలను, మరింత విస్తృతంగా అందించేందుకు, దేశవ్యాప్తంగా ప్రఖ్యా తి గాంచిన అపోలో హాస్పిట ల్స్ గ్రూప్ తో చేతులు కలిపా మని, అత్యాధునిక వైద్య సేవ లు అందించేందుకు, అపోలో స్పెక్టా హాస్పిటల్ అన్ని హంగు లతో రూపుదిద్దుకుందని, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్, డాక్టర్ నిరు పమ లు తెలిపారు. ఈ నెల 14 వ తేది సోమవారం నుండి, జనరల్ మెడిసిన్ మొదలు ట్రా మా, క్రిటికల్ కేర్ వరకు, అన్ని వైద్య విభాగాలలో, అపోలో హాస్పిటల్ ప్రమాణాలతో, ప్రా రంభించనున్నట్లు సమావేశం లో వివరించారు. జనరల్ మెడి సిన్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ నియోనాటల్, ఆర్థోపెడిక్స్, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జరీ తదితర అన్ని విభాగాలలో, అన్ని రకాల ఎమర్జెన్సీ, ట్రామా కేర్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.అన్ని రకాల వైద్యసేవలను, చీరాల, పర్చూ రు, బాపట్ల నియోజకవర్గాల, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని వారు కోరారు.ఐదు దశాబ్దాలకు పైగా వైద్య సేవా రంగంలో, ప్రత్యేక గుర్తింపు, ప్రజల ఆధారాభిమా నాలను పొందిన, దేవాలయం లాంటి మంచి హాస్పిటల్ అని, ప్రత్యేక గుర్తింపు ఉన్న మాణి క్యమ్మ హాస్పిటల్, విస్తృత వైద్య సేవలు అందించేందుకు దాల్చిన మరో పేరే, అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ కావడం, చీరాల ప్రాంత ప్రజల అదృష్టం.

## ఎమ్మెల్యేకు విరాళాలు అందజేత






**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 13**

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులకు తమవంతుగా పలువురు సాయంచేస్తూ దాతృత్వం చాటుకుంటున్నారు. కందుకూరు పట్టణానికి చెందిన తల్లపనేని నర్సింగరావు 10,000 కందుకూరు మండలం మోపాడు గ్రామానికి చెందిన తల్లపనేని రవికుమార్ 10,000 కందుకూరు మండలం మండలం పంటవారి పాలెం గ్రామానికి చెందిన మన్నం రమణయ్య 10,000విరాళాన్ని వరద బాధితుల కోసం ఆదివారం ఎమ్మెల్యే నాగేశ్వరరావు కి అందించారు. మొత్తంగా 30,000విరాళాలను దాతలు అందజేయడం జరిగింది. వీరందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు తానికొండ రమణయ్య తదితరున్నారు.

## వైభావంగా ముగిసిన శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

### పులివాహనం పై వాసవి మాత నగరోత్సవం


### భక్తులకు కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు



**పెన్ పవర్ గిద్దలూరు అక్టోబర్ 13**

శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి చండ ముండ భండా సుర రక్త బీజా సంహారిణి యు భక్త రక్షణ దాక్షిణ్య కటాక్షి ని యగు శ్రీ పరమేశ్వరి యశంబున అవతరించి న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరం ఆశ్వయూజ శుద్ధ పాడ్యమి మొదలు ద్వాదశి వరకు జరిగిన శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రాత్రి శ్రీ వాసవి మాతా గ్రామోత్సవం తో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవం తో ఈ మహోత్సవాలు ముగిసాయి సోమవారం నాడు వసంతోత్సవం శేష పాన్పు అలంకారం తో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఈ గ్రామోత్సవం సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగింది. గ్రామోత్సవం లో బాలయపల్లె గ్రామానికి చెందిన కందుల రవి కుమార్ బృందం చే నిర్వహించబడిన కొలుకు భజన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాణ సంచా తారా జువ్వ ల తో పట్టణం మారు మోగి పోయింది. ఈ తొమ్మిది రోజులు గా వాసవి కన్యకా పరమేశ్వరి వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చి భక్తుల ను పునీతుల ను చేసింది. మొదటి గా రాజేశ్వరి, ధన లక్ష్మీ,గాయత్రీ, అన్నపూర్ణ, మీనాక్షి, పార్వతీ దేవి,మూలా నక్షత్రం సమయంలో సరస్వతీ దేవి,మహిసాసురమర్ధని,కామాక్షి , విజయ లక్ష్మి లు గా దర్శనం ఇచ్చిన అమ్మ వారు ఆదివారం నాడు గ్రామోత్సవం లో విజయ దరహాసం తో పులి వాహనాన్ని అధిరోహించి విజయ లక్ష్మి గా ప్రజల కు దర్శనమిచ్చారు. భాజభజంత్రీలు తారాజువ్వలు బాణ సంచా, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య అంగ రంగ వైభవంగా సాగింది. గ్రామంలో భక్తులు అమ్మ వారికి దారి పొడవునా వారు పోసి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ గ్రామోత్సవం లో పోలీసులు సి ఐ సురేశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం వసంతోత్సవం ,శేష పాన్పు తో ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా ముగిసాయి.

## పొదిలి మహాలక్ష్మమ్మ ఆలయంలో పూర్ణాహుతి పూజల్లో పాల్గొన్న అనిల్



**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 13**

పొదిలి లోని మహాలక్ష్మమ్మ దేవస్థానంలో శనివారం నాడు జరిగిన పూర్ణాహుతి పూజా కార్యక్రమాల్లో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, తెలుగుదేశం నాయకులు వరికుంట్ల అనిల్ కుమార్ పాల్గొన్నారు దసరా శరన్నవరాత్రుల సందర్భంగా పది రోజులపాటు మహాలక్ష్మి ఆలయంలోని భక్తులకు వరికుంట్ల అనిల్ ప్రసాద వితరణ జరిపారు అనంతరం దసరా సందర్భంగా మహాలక్ష్మమ్మ ఆలయంలో అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనిల్ కుమార్ ను ఆలయ పూజారితోపాటు నిర్వాహకులు శాలువా, పూలదండతో సత్కరించి సాదరంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ముండ్లపాడు గ్రామంలో వసంతోత్సవం..

**దసరా శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా అమ్మవారి గ్రామోత్సవం... ఆకట్టుకున్న కోలాటం...**





**గిద్దలూరు పెన్ పోసెర్ ఆక్టోబర్ 13**

ఈనెల 3 నుండి ప్రారంభమైన దసరా దేవి శరన్నవరాత్రు లు 13వ తేదీ అమ్మవారి గ్రామోత్సవం తో ముగిసి . ఏ సంధర్భంగా ఆదివారం వసంతోత్సవం వైభవంగా జరిగింది. గిద్దలూరు మండలం ముండ్లపాడు లో శ్రీ సీతారామాంజనేయ స్వామీ దేవస్థానం లో ముండ్లపాడు ఆర్యవైశ్యులు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి కి దసరా శరన్నవరాత్రులు గత తొమ్మిది రోజులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం గ్రామంలో అమ్మవారి కలశాలతో వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం అమ్మవారి గ్రామోత్సవం సాంప్రదాయంగా నిర్వహించారు భక్తులు దారి పొడవునా వారు పోస్తూ అమ్మవారికి కాయా కర్పూరం సమర్పించి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు .ఆర్యవైశ్య మహిళలు కోలాటం వేసి భక్తుల ను అలరింప చేశారు గ్రామోత్సవం తిలకించిన ప్రజలు, భక్తులు భక్తిపారవిష్యలో మునిగిపోయారు. ఈ కార్యక్రమంల శ్రీసీతారామాంజనేయ స్వామి కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# కొమరోలు, అల్లినగరంలలో గార్మి గంధం ఉరుసు మహోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**మహబూబ్ సుభాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని స్వాముల వారి దర్గాలను అందంగా అలంకరించిన దర్గాల కమిటీ కార్యవర్గ సభ్యులు.**

**దర్గాల ప్రాంగణాలను, పరిసరవీధులను తోరణాలు, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన దర్గాల నిర్వాహకులు.**

**సోమవారం ఉరుసు మహోత్సవ వేడుకలు నిర్వహణ - కుల మతాలకు అతీతంగా తరలిరానున్న భక్తజన సందోహం**

**భక్తులకు స్వామి వారి నైవేద్యం, పంపిణీ అన్నదాన కార్యక్రమాలు**







**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 13**

కొమరోలు మండలం కొమరోలు, అల్లినగరం గ్రామాలలో వెలసిన మహబూబ్ సుభాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని స్వాములవారి గార్మి గంధం ఉరుసు మహోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని మహబూబ్ సుభాని స్వాములవారి దర్గాల నిర్వాహకులు తెలిపారు. కొమరోలులోని ఇస్లాం పేటలో గల మహబూబ్ సుభాని సయ్యద్ ఖాదర్ జిలాని స్వాములవారి దర్గాలో ఉరుసు మహోత్సవ వేడుకలు గత దశాబ్దాలుగా ఘనంగా జరుగుతున్నాయి .ఆ సందర్భంగా ఉరుసు మహోత్సవ వేడుకలను తిలకించి మొక్కులు తీర్చుకునేందుకు కొమరోలు తో పాటు పరిసర గ్రామాల నుంచి కులమతాలకు అతీతంగా వేల సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. కాగా ఈనెల 14వ తేదీ సోమవారం మహబూబ్ సుభాని స్వాముల వారి ఉరుసు మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దర్గా కమిటీ అధ్యక్షులు కొమరోలు ఎంపీటీసీ సభ్యులు షేక్ సుభాని, కార్యవర్గ సభ్యులు షఫీ ఖాజా,హోండా కాసిం తదితరు తెలిపారు. ఆ సందర్భంగా దర్గాను, దర్గా ప్రాంగణాన్ని పరిసరవీధులను రంగురంగుల విద్యుపాలతో, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సోమవారం రాత్రి మేళ తాళాలతో భక్తిశ్రద్ధలతో గంధం దర్గాకు చేర్చి దర్గాలో ఫాతేహాలు నిర్వహిస్తారు. ఆ కార్యక్రమానికి కొమరోలు తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు కులమతాలకు అతీతంగా తరలివచ్చి మొక్కులు తీసుకుంటారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు .రాత్రి 9 గంటల నుంచి ఖవ్వాలి ప్రోగ్రాం ఏర్పాటు చేస్తున్నామని రాత్రి మూడు గంటల నుంచి మహబూబ్ సుభాని స్వాముల వారి గంధం జెండాలను ప్రత్యేక వాహనంలో అలంకరించి మేళ తాళాలు, కనక తప్పెట్లు, బాణసంచా కాల్పులతో పట్టణంలోని వీధులలో గొప్ప ఊరేగింపు నిర్వహిస్తారు. మరుసటి రోజు ఉదయం జెండాలను దర్గాలకు చేర్చి స్వామి వారి పవిత్రమైన గంధం, స్వామి వారి ప్రసాదాన్ని ఇంటింటికి పంపిణీ చేస్తారు. అల్లినగరం గ్రామంలో వెలసిన మహబూబ్ సుబహాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని స్వాములవారి దర్గా గార్మి ఉరుసు మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని దర్గా కమిటీ సభ్యు లు గోల్కొండ చాంద్ బాషా, షేక్ సత్తార్ ,షేక్ అల్లా బకష్, గోల్కొండ బ్రదర్స్ తెలిపారు. ఆ సందర్భంగా దర్గాను దర్గా ప్రాంగణాన్ని పరిసర వీధులను రంగురంగుల విద్యుత్ దీపాలు తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సోమవారం సాయంత్రం మహబూబ్ సుభాని సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని స్వాముల వారి జండాలను అందంగా అలంకరించి ప్రత్యేక వాహనంలో ఏర్పాటుచేసి, గంధం స్వామివారి నైవేద్యంతో గ్రామంలో కనక తప్పెట్లు, మేళ తాళాలు, బాణసంచా కాల్పులతో, ఫకీర్ల ఖసీదాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహిస్తారు. అనంతరం దర్గాలలో ఫాతిహాలు నిర్వహిస్తారు. ఉరుసు మహోత్సవ వేడుకలను తిలకించి మొక్కులు తీర్చుకునేందుకు అల్లినగరం గ్రామం తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు కుల మతాలకు అతీతంగా వేలాదిగా తరలివస్తారు .వారందరికీ స్వామి వారి నైవేద్యం పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. గార్మి ఉరుసు మహోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు దూర ప్రాంతాల్లో ఉన్న అల్లినగరం గ్రామస్తులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు.

## సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు వితరణ



**కావలి: పెన్ పవర్ అక్టోబర్ 13**

కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు బియ్యం ప్రతి నెలా పోస్టాఫీసు నందు నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సభ్యులు ఎమ్ వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేద పిల్లల్ని సంరక్షించడం అభినందనీయమని పేర్కొన్నారు. సంయుక్త సంరక్షణలో ఉన్న పిల్లలు ఎంతో ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. పిల్లల్ని దత్తత తీసుకోని సహాయం అందజేస్తున్న దాతలను అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ పేద పిల్లల్ని సంరక్షిస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు,డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పి పద్మజ, డాక్టర్ పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవి,డాక్టర్ పి శ్రీధర్ - డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు,యమ్.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు ఎమ్ వి యన్ ప్రసాదరావు, షేక్ ఖాధర్ బాషా, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

## రాధాకు 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**పిట్టకాయ గుల్ల పూర్వ విద్యార్థుల దాతృత్వం**



**బేస్తవారిపేట,పెన్ పవర్ అక్టోబర్ 13**

తమతో పాటు చదువుకొని వివాహం అనంతరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి గ్రామానికి చెందిన సూరిపోయిన రాధాకు1997-98 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ వంతు సహాయంగా 55 వేల రూపాయలు ఆదివారం ఈ సందర్భంగా గత రెండు నెలల క్రితం పిట్ట కాయగుల్ల హైస్కూల్లో పూర్వ విద్యార్థులు గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ సందర్భంలో సన్నపోయిన రాధా వివాహ అనంతరం చనిపోయి ఇద్దరు అమ్మాయిలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందన్న విషయం తెలుసుకున్న మిత్రులు రాధాకు ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి ఆర్థిక సహాయం 1997-1998 టెన్త్ క్లాస్ బ్యాచ్ పిటికాయిగుల్ల ఇటీవల కాలంలో 27 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం పిటికాయ గుళ్ళ హై స్కూల్ నందు నిర్వహించటం జరిగింది. అప్పుడు అందరూ విద్యార్థులు కలుసుకొని ఒకరికొకరు సమాచారం ఒకరు తెలుసుకొని పాత రోజులు గుర్తు చేసుకుంటూ సంతోషంగా కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి వచ్చిన తన స్నేహితురాలు సూరెబోయినరాధా విషయం తెలుసుకున్న స్నేహితులు తన భర్త చనిపోయి తన ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బందిలో ఉందని తెలుసుకొని అందరూ కలిసి ఈ రోజు 55 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలికి భరోసా కల్పించి భవిష్యత్తులో కూడా ఎటువంటి ఇబ్బందులు వచ్చినా మాకు తెలియజేయాలని చెప్పి అందరూ కలిసి తమ స్నేహితురాలికి భరోసా కల్పించడం జరిగింది.

## మద్యం లాటరి పక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి





**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**

మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయటానికి అవసరమైన లాటరీ ప్రక్రియను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఖాజా మొహియుద్దీన్ చెప్పారు.జిల్లాలో 171 దుకాణాలకు గాను మొత్తం 3466 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో సోమవారం పారదర్శకంగా లాటరీ ప్రక్రియను నిర్వహిస్తామని,; ఇందుకోసం రెండు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒకటి,జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో మరొకటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.దరఖాస్తుదారులందరూ ఉదయం 7:30 గంటలకల్లా చేరుకోవాలని, ఉదయం 8 గంటలకు మొదటి డ్రా తీస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా;ఆదివారం అంబేద్కర్ భవనాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఎల్.ఈ.డీ. స్క్రీన్లు,సౌండ్ సిస్టం, వర్షం పడినా ఇబ్బంది లేకుండా ప్రాంగణంలో వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు, అర్జీదారులకు అవసరమైన సదుపాయాలు,జన సమూహాన్ని కట్టడి చేయటానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆమె పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ,ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఏ. ఈ.ఎస్.లు డి.బాలయ్య, వై.వెంకట్, ఏ.జనార్దన్ రావు, ఎక్సైజ్ సి.ఐ.లు, ఎస్.ఐ.లు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మానవతా సేవా సంస్థ

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 13**

ఆర్థిక సహాయం అందజేసిన మానవత స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ కల్లూరి రామిరెడ్డి కన్వీనర్ వి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పామూరు పంచాయతీ గోపాలపురం గ్రామంలో కోలనీడు నారాయణకు ప్రమాదవస్తు కారణంగా మంచానికే పరిమితమైన తల్లిదండ్రులు లేక దీన వ్యవస్థలో ఉన్న కోలనీడు నారాయణకు స్వచ్ఛంద సేవ సంఘం సంస్థ ఆధ్వర్యంలో ఇతరుల ద్వారా 25000. రూ సంఘం సంస్థ ద్వారా 5000. రూ మొత్తం 30.000.రూ ఇవ్వడం జరిగింది గ్రామాల్లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపడతామని సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిబలిమి ముసలయ్య ఉపాధ్యక్షులు రంగారెడ్డి ఆర్థిక కార్యదర్శి తోట రమేష్ ,వెండిదండి వెంకటేశ్వర రెడ్డి, తుదేడి వెంకటేశ్వరరావు, ఎడవల్లి వెంకట సుబ్బయ్య ,ఎం తిరుపతిరెడ్డి, అంచూరి సత్యనారాయణ రెడ్డి ,ఆకుల మాలాద్రి ,మితికెల నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రాబోయే మూడు రోజులుభారీ వర్షాలు

## తీర ప్రాంత మండలాలపై ప్రత్యేక దృష్టి -సురక్షిత ప్రాంతాలకు ప్రజల్ని తరలించాలి





**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**

దక్షిణ కోస్తా ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టింది. ముఖ్యంగా తీర ప్రాంత మండలాల పై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి, వివిధ శాఖలు సమన్వయంతో పని చేయటానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమును అధికారులు ఏర్పాటు చేశారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య, రోడ్లు భవనాలు,విద్యుత్, వైద్య శాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఈ కంట్రోల్ రూములో నిరంతరం విధులు నిర్వహిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటనాయుడు ఆదివారం కొత్తపట్నం మండలంలో పర్యటించారు. మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి క్షేత్రస్థాయి పరిస్థితిపై ఆరా తీశారు. తుఫాను షెల్టర్ కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తీసుకోవలసిన చర్యలు, మహిళలు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, వృద్ధులపై ప్రత్యేక దృష్టి, అవసరమైన మందులను అందుబాటులో పెట్టుకోవడం, పారిశుధ్య నిర్వహణ, తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో వారు సమీక్షించారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారు

### గ్రామోత్సవానికి సర్వం సిద్ధం.

### ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసులు భద్రత ఏర్పాట్లు.



**పెన్ పవర్ ,కంభం అక్టోబర్ 13.**

అమ్మవారు ఉగ్రరూపంలో ఒక చేతిలో త్రిశూలంతో సింహవాహిని దుష్టశిక్షణ గావిస్తూ ఉంటుంది. అమ్మవారు పరిపూర్ణ రూపాలలో పరిపూర్ణమైనది. ఈ తల్లి దుష్ట సంహారిని శిష్ట సంరక్షణీ మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారి దర్శనం ఇచ్చారు. కంభం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆదివారం శ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో గ్రామోత్సవం చేసేందుకు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం రాత్రి గ్రామోత్సవానికి సిద్ధమైన అమ్మ వారు సోమవారం ఉదయం వరకు పురవీధుల్లో సాంప్రదాయబద్ధంగా ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మేళ తాళాలు విన్యాసాలతో ఊరేగింపు ఆద్యంతం భక్తి శ్రద్ధలతో సాగింది. గ్రామోత్సవం వెంట పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు .అమ్మవారిని భక్తులు సందర్శించుకున్న భక్తులకు తీర్ధ ప్రతిసాధాలు అందజేశారు.

**భారీగా పోలీసు బందోబస్తు...**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దసరా నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా గ్రామో త్సవం నిర్వహణకు మార్కాపురం డీఎస్పీ ఆధ్వర్యంలో కంభం సీఐ కె. మల్లికార్జున ఎస్ఐ బి. నరసింహారావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు .అన్ని ప్రార్థనా మందిరాల వద్ద ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు మోహరించారు. కంభంతోపాటు వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ఐలు సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

## యారవ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన పూసల కాలనీవాసులు

**పెన్ పవర్ పామూరు అక్టోబర్ 13**

పట్టణంలోని యారావ శ్రీనివాసులు కార్యాలయం నందు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసినా పూసల కాలనీ వాసులు. అనంతరం యారావ శ్రీనివాసుల కు శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మా ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నాము. కావున కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో మా సమస్యను పరిష్కరం చేయాలని యారవ శ్రీనివాసులను కోరారు. ఈ కార్యక్రమంలో మితికల నారాయణ రియల్ ఎస్టేట్ వ్యాపారి,విజయ్ కుమార్ ,కొండయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, ఆనంద్, విజయ్, సుబ్బయ్య, వంశీ, గణేష్, నరసింహులు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, కాంతారావు, నాలుగవ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిత్తూరు జిల్లాస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సభను జయప్రదం చేయండి

### కాంట్రాక్టు మరియు ఔటసోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లాచైర్మన్ పి.బి. బాలసుబ్రమణ్యం

**పలమనేరు అక్టోబర్ 13(పెన్ పవర్)**

ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందర్నీ ఐక్యం చేసి జిల్లాస్థాయిలో కాంట్రాక్టు మరియు ఔటసోర్సింగ్ అసోసియేషన్ ను సంస్థాగతంగా బలపరిచేందుకు ఈనెల 20వ తేదీ ఆదివారం చిత్తూరులోని రెవెన్యూ భవన్ లో జరిగే జిల్లాస్థాయి అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సభను జయప్రదం చేయాలని కాంట్రాక్టు మరియు ఔటసోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లాచైర్మన్ పి.బి. బాలసుబ్రమణ్యం ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలమనేరు మున్సిపల్ బాపూజీ ఉద్యానవనం లో జరిగిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీ ఆదివారం చిత్తూరు రెవిన్యూ భవన్ లో జిల్లాస్థాయి సమావేశం జరుగుతుందని సమావేశానికి రాష్ట్రస్థాయి కమిటీసభ్యులు విచ్చేస్తున్నారని కావున ఈ జిల్లా స్థాయి సభకు జిల్లాలోని అన్ని ప్రభుత్వశాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పాల్గొని మన బలాన్ని బలగాన్ని ప్రభుత్వం గుర్తించే విధంగా తరలివచ్చి



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హరికృష్ణ, నరేష్, శివకుమార్, మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న ప్రశాంత్ రాజు,బాబు వెటర్నరీ శాఖలో పనిచేస్తున్న రమణ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్ష సూచనతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి - పెన్‌పవర్, అక్టోబరు 13.**

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా రానున్న నాలుగు రోజుల్లో అక్టోబర్ 14 నుండి 17 వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ వారి హెచ్చరికలు జారీ చేసిందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంత ప్రజలు కూడా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. రానున్న నాలుగు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని తెలిపారు. ఈ మేరకు ఆయన ముందస్తు జాగ్రత్త లు తీసుకోవాలంటూ పోలీస్ ,రెవెన్యూ, మున్సిపల్ ,అగ్నిమాపక, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లల్లో



ఎవరూ నివాసం ఉండవద్దని, అలాంటి ఇళ్లపై మునిసిపల్, గ్రామ పంచాయతీ అధికారులకు ముందే సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పిస్తామని తెలిపారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాం తాలు, నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరూ వెళ్లొదని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా వ్యాధులకుగురైన వారికి తక్షణ చికిత్స అందేందుకు గ్రామ వార్డు సచివాలయ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు అందరు జిల్లా యంత్రాంగానికి అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు.

## వైభావంగా ముగిసిన

# శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

### పులివాహనం పై వాసవి మాత నగరోత్సవం

### భక్తులకు కనువిందు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పెన్ పవర్ గిద్దలూరు అక్టోబర్ 13**

శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి చండ ముండ భండా సుర రక్త బీజా సంహారిణి యు భక్త రక్షణ దాక్షిణ్య కటాక్షి ని యగు శ్రీ పరమేశ్వరి యశంబున అవతరించి న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం స్వస్తి శ్రీ క్రోది నామ సంవత్సరం ఆశ్వయూజ శుద్ధ పాడ్యమి మొదలు ద్వాదశి వరకు జరిగిన శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం రాత్రి శ్రీ వాసవి మాతా గ్రామోత్సవం తో అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవం తో ఈ మహోత్సవాలు ముగిసాయి సోమవారం నాడు వసంతోత్సవం శేష పాన్పు అలంకారం తో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఈ గ్రామోత్సవం సోమవారం ఉదయం 9 గంటల వరకు కొనసాగింది. గ్రామోత్సవం లో బాలయపల్లె గ్రామానికి చెందిన కందుల రవి కుమార్ బృందం చే నిర్వహించబడిన కొలుకు భజన వివిధ



సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాణ సంచా తారా జువ్వ ల తో పట్టణం మారు మోగి పోయింది. ఈ తొమ్మిది రోజులు గా వాసవి కన్యకా పరమేశ్వరి వివిధ అలంకారాలతో భక్తులకు దర్శనమిచ్చి భక్తుల ను పునీతుల ను చేసింది. మొదటి గా రాజేశ్వరి, ధన లక్ష్మీ,గాయత్రీ, అన్నపూర్ణ, మీనాక్షి, పార్వతీ దేవి,మూలా నక్షత్రం సమయంలో సరస్వతీ దేవి,మహిసాసురమర్ధని,కామాక్షి , విజయ లక్ష్మి లు గా దర్శనం ఇచ్చిన అమ్మ వారు ఆదివారం నాడు గ్రామోత్సవం లో విజయ దరహాసం తో విజయ లక్ష్మి గా ప్రజల కు దర్శనమిచ్చారు. పులి వాహనం పై అధిష్టించారు. గ్రామంలో భక్తులు అమ్మ వారికి దారి పొడవునా వారు పోసి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ గ్రామోత్సవం లో పోలీసులు సి ఐ సురేశ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం వసంతోత్సవం ,శేష పాన్పు తో ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగ రంగ వైభవంగా ముగిసాయి.

## ఘనంగా బెల్లంకొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే కందుల





**పొదిలి, పెన్ పవర్ అక్టోబర్ 12**

మండలంలోని కంబాలపాడు గ్రామంలో అంకాల పరమేశ్వరి సన్నిధిలో శనివారం నాడు బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకల్లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొని శ్రీనివాస రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ వెనుకబడ్డ పొదిలి ప్రాంతంలో విద్యాసంస్థలను నెలకొల్పి, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులను ఆయన ప్రత్యేకంగా కొనియాడారు బెల్లంకొండ శ్రీనివాసరావు భవిష్యత్తులో కూడా మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, అందుకు అంకాల పరమేశ్వరి దేవి ఆశీస్సులు ఆయనకు పుష్కలంగా లభించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందులతో పాటు వీరిశెట్టి కళాశాల కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు ఆవులూరి ఎల్లమంద, మీగడ ఓబుల్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చంద్రప్ప అధ్వర్యంలో భాజాపాలో చేరిన యువత





**తిరుపతి - పెన్‌పవర్, అక్టోబరు 13**

తిరుపతి లోని జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప,బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అధ్వర్యంలో అశోక్,డా.వెంకటరమణ,కరుణాకర్ రెడ్డి,డాక్టర్ పెనుబాల చంద్రశేఖర్ ద్వారా లక్ష్మి నరేష్ బిజెపి పార్టీలో చేరారు. వీరికి జిల్లా అధ్యక్షులు చంద్రప్ప పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. వీరితో పాటు యాభై మందికి పైగా యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధికార ప్రతినిది సామంచి శ్రీనివాసులు, తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ అజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిలు వరప్రసాద్, కార్యదర్శిలు డాక్టర్ నరేష్ మల్ల కుప్పం శేఖర్, బిజెపి నాయకులు పొనగంటి భాస్కర్, మండల అధ్యక్షులు తేజ ప్రభాకర్, మురళి, జీవన్ మరియు బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంగోలులో 'మీకోసం కార్యక్రమం రద్దు

**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**

ఈనెల 14వ తేదీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే మీకోసం ( గ్రీవెన్స్ ) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఆర్.శ్రీలత తెలిపారు. జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు కోసం సోమవారం లాటరీ ప్రక్రియను నిర్వహించాల్సి ఉన్నది. జిల్లా కలెక్టరుతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ ప్రక్రియలో పాల్గొనాల్సి ఉన్నందున 'మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని, దూరప్రాంతాల నుంచి ఎవరూ ఒంగోలు రావద్దని డీ.ఆర్.వో. సూచించారు.

# తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసిన వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుంది

:కష్టపడి పని చేస్తే పదవులు వెతుక్కుంటూ వస్తాయనే దానికి దామచర్ల సత్య ఉదాహరణ

:మంత్రి డా. డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి -కొండపిలో అట్టహాసంగా దామచర్ల సత్య అభినందన సభ





**బ్యూరో పెన్ పవర్, ప్రకాశం అక్టోబర్ 13:**
తెలుగుదేశం పార్టీలో నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయనే దానికి దామచర్ల సత్య ఒక ఉదాహరణ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు కొండపి సీతారామ కల్యాణ మండపంలో ఏపీ మ్యారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యకు అభినందన సభ నిర్వహించారు. ముందుగా కొండపి మెయిన్ సెంటర్ నుంచి కళ్యాణ మండపం వరకు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ......తెలుగుదేశం పార్టీలో నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయనే దానికి దామచర్ల సత్య ఒక ఉదాహరణ అని అన్నారు. సత్య ఏ బాధ్యతలు అప్పగించినా సమర్థవంతంగా నిర్వర్తి ఇస్తాడని అన్నారు. చిన్న వయసులోనే చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమన్నారు. సత్య కార్యకర్తలకు ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాచుకునేవాడన్నారు. ఆయన కార్యకర్తలను ఆదరించే విధానం పార్టీకి చేసిన సేవను గుర్తించి చంద్రబాబు నాయుడు మారి టైం బోర్డు చైర్మన్ గా అవకాశం కల్పించి సత్కరించారన్నారు. ఏ నాయకుడికైనా పదవులు అలంకారం మాత్రమేనని ప్రజలకు చేసిన సేవే చరిత్రలో మిగిలిపోతుందన్నారు. చంద్రబాబు నాయుడుకు సత్య మీద పూర్తి నమ్మకం ఉందన్నారు. సత్య భవిష్యత్ లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నటు మంత్రి తెలిపారు. గత ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని అన్నారు. ఎస్సి కార్పొరేషన్ ని నిర్వీర్యం చేసారని, 5 ఏళ్లలో ఒక్కరికీ కూడా ఒక్క రుణం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. తెలుగుదేశం పార్టీ 100 రోజుల పాలనలోనే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమానికి కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నేతాజీ సేవా సమితి సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం.





**చీరాల, అక్టోబర్ 13, పెన్ పవర్**
నేతాజీ సేవా సమితి సేవా కార్యక్రమాలు ప్రశంసనీ యమని, సమితి నిర్వాహకుల ను పలువురు అభినందించా రు. నేతాజీ సేవా సమితి ఆధ్వ ర్యంలో, నిరంతరం కొనసాగిస్తు న్న సేవాకార్యక్రమాలలో భాగం గా, శనివారం పేరాల- చిన్న ర థం కూడలి లోని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద రిక్షా కార్మికులకి, పారిశు ధ్య కార్మికులు, యాచకులకు అల్పాహార పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరి రక్షణకై, ప్లాస్టిక్ సంచుల వాడ టం నిషేధించి, కేవలం గుడ్డ సంచులనే వాడాలని పిలుపు నిచ్చి, గుడ్డ సంచులను పంపి ణీ చేశారు. తొలుత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ కి, ఘనం గా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో నేతాజీ సేవా సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్ర మూర్తి, స మితి ప్రతినిధులు తడవర్తి చంద్ర, కె.రామారావు, ఎన్.జి. వి.ప్రసాదరావు, మణిబాబు, రవి, నేతాజీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## క్లాత్ బ్యాగ్స్ ఉండగా.. ప్లాస్టిక్ బ్యాగ్స్ ఎందుకు దండగ...

జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆ ర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి(భాను మాస్టర్)




**చీరాల, అక్టోబర్ 13,పెన్ పవర్**
క్లాత్ బ్యాగ్స్ ఉండ గా.., పర్యావరణానికి ప్రమా దకరమైన ప్లాస్టిక్ బ్యాగ్స్ ని, వినియోగించడం ఎందుకు దండగ...,అని, జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ పవని భాను చంద్ర మూర్తి(భాను మా స్టర్)అన్నారు. చీరాల రైల్వే స్టే షన్ రోడ్ లోని స్నేహ ఎలక్ట్రా నిక్స్ నందు, భాను మాస్టర్ ఆ ధ్వర్యంలో, ఆయన సొంత ఖ ర్చులతో, తయారు చేయించిన గుడ్డ సంచుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ కో-ఆర్డినేటర్ భాను మాస్ట ర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ వెంట గుడ్డ సంచులను ఉంచుకోవడం, తద్వారా ప్లాస్టి క్ కవర్ల వాడకాన్ని నిషేధించ డం ద్వారా, పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారవుతా రన్నారు. పాలిథిన్ కవర్లకు ప్ర త్యామ్నాయంగా, గుడ్డ సంచు ల వాడకం వలన కలిగే ప్రయోజనాలపై, ప్రజల్లో అవగాహన పెంచేందుకు, వివిధ కార్యక్రమా లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో దావులూరి నాగేశ్వరరావు, యన్నం య ల్లమందేశ్వరరావు, గుంటూరు త్రివిక్రమ్ తదితరులు పాల్గొ న్నారు.

## సెల్యూట్ పోలీస్

సకాలంలో స్పందించిన పోలీసులు

ఆత్మహత్య చేసుకోబోతున్న వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు

పోలీసులకు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**
కుటుంబ సమస్యలతో ఒంగోలుకు చెందిన రమేష్ (30 సం) అనే వ్యక్తి ఈనెల 12వ తేదీన సుమారు రాత్రి 08.00 సమయంలో తాను చనిపోతున్నానని చెప్పి తన అక్కకి ఫోన్ చేసి రైల్వే ట్రాక్ పైకి వెళ్లాడు.తన అక్క వెంటనే ఒంగోలు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లోని పోలీస్ అధికారులకు తెలియపరిచారు.వెంటనే స్పందించిన ఒంగోలు టు టౌన్ సీఐ శ్రీనివాసరావు ఐటీ కోర్ టీమ్ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యక్తి యొక్క లొకేషన్ ను తన రక్షక మొబైల్ సిబ్బందికి ఒంగోలులోని రామ్ నగర్ 11 వ లైన్ రైల్వే ట్రాక్ వద్ద ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను కాపాడారు.అనంతరం ఆ వ్యక్తి ఆత్మహత్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహించి అతని యొక్క కుటుంబ సభ్యులకు అప్పగించారు.వెంటనే స్పందించి సదరు వ్యక్తి యొక్క ప్రాణాలను చాకచక్యంతో కాపాడిన పోలీసులకు అతను కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విధులలో మంచి పనితీరు కనబర్చిన ఒంగోలు టూ టౌన్ సీఐ శ్రీనివాసరావు,రక్షక మొబైల్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ కిషోర్,ఐటి కోర్ సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.

## వెండి కిరీటం బహుకరణ లింగసముద్రం





**పెన్ పవర్ అక్టోబర్ 13**
నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రమైన లింగసముద్రంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వర బేకరీ యజమాని రాయళ్ల ప్రసాద్ వెండి కిరీటాన్ని బహుకరించారు.ఒక లక్ష ముప్పై వేలు విలువచేసే వెండి కిరీటానికి విజయదశమి రోజు నవరాత్రుల చివరి రోజు అయిన శనివారం ఆలయంలో రాయళ్ళ ప్రసాద్ యామిని సరస్వతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త అడపా రంగయ్య,ప్రధాన అర్చకులు వెల్లటూరి రాధాకృష్ణ, అందజేశారు.అనంతరం స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా అడపా రంగయ్య మాట్లాడుతూ స్వామి వారి పట్ల అత్యంత విశ్వాసంతో కూడిన భక్తుడిగా ప్రసాద్ ఉన్నారని,ఆయన స్వామివారికి వెండి కిరీటం చేయించడం అభినందనీయమని అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పీటీసీ సభ్యుడు మడతల కస్తూరి రెడ్డి



**కనిగిరి ఆర్సీఇన్చార్జి, పెన్ పవర్, అక్టోబర్ 13**
కనిగిరి మండలం జమ్మలమడక గ్రామంలో ఆదివారం జడ్పీటీసీ సభ్యుడు మడతల కస్తూరిరెడ్డి నల్లదిమ్మె కొండారెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాశం కొండయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పేతురు, తిరుపతయ్య, దుద్దేల కోటిరెడ్డి, నరాల సుబ్బరాయుడు, మితికాల నరసింహులు, మితికాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*ద్విచక్ర వాహణదారునికి గాయాలు -పత్తాలేని 108 వాహనం*






**పలమనేరు అక్టోబరు 13, (పెన్ పవర్):**
నియోజకవర్గ పరిధి, గంగవరం మండలం లోని గంధ్రాజుపల్లె పంచాయతీ తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిపై ద్విచక్రవాహనం (నెం:కె.ఎ.02, జె.పి.6357) ఢీకొన్న ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు కథనం మేరకు వివరాలిలా..బెంగళూరు నుండీ చిత్తూరు వైపుగా కారులో వెళు తున్న ఓవ్యక్తి రోడ్డు ప్రక్కన ఆపి రోడ్డుకు అటువైపు నున్న హోటల్లో టీ త్రాగడానికి రోడ్డు దాటుతున్న క్రమంలో చిత్తూరు వైపు నుండీ బెంగళూరుకు వెళుతున్న ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆవ్యక్తి మృతి చెందాడు. అలాగే ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనముపై ప్రయాణిస్తున్న భార్యాభర్తలు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.కాగా మృతి చెందిన వ్యక్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

**పత్తాలేని 108వాహనం**
ప్రమాదం జరిగి సుమారు ఒక గంటకు పైగా ప్రయత్నం చేసినా 108వాహనం అక్కడకు చేరుకోలేదని స్థానికులు మండిపడ్డారు. ద్విచక్ర వాహనములోని భార్యాభర్తలు గాయపడి రోడ్డుపై అచేతనంగా పడి ఉన్న ఇద్దరినీ సుమారు 15 కిలోమీటర్ల దూరంలో నున్న పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించడానికి చివరకు వేరే వాహనంపై పంపించామని అన్నారు. తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిపై నిత్యం ఏదో ఒక ప్రమాదం జరుగుతున్నా 108వాహనం మాత్రం సరైన సమయానికి అక్కడకు చేరదని, తద్వారా కొన్ని ప్రమాదాలలో గాయపడిన వ్యక్తులు సరైన సమయంలో ఆసుపత్రికి చేరుకోక మృతి చెందిన సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని విమర్శలు ఉన్నాయి.

**108 వాహనాలపై ఎమ్మెల్యే అసహనం**
గతంలో కూడా పెద్దపంజాని మండలంలో జరిగిన ఓరోడ్డు ప్రమాదంలో పలువురు గాయపడిన సంఘటనలో ఇదేవిధంగా 108 వాహనాలు సరైన సమయంలో అందుబాటులో లేవని సాక్షాత్తు నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అసహనం వ్యక్తం చేశారు.పైగా అప్పుడు జిల్లా అధికారులకు కూడా పిర్యాదు చేసినా 108వాహనాలు తీరు మారకపోవడం గమనార్హం.

## వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాలు....

**సింగరాయకొండ పెన్ పవర్ అక్టోబర్ 13:**
మండలంలో దక్షిణ సింహాచలం గా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం దసరా ఉత్సవాలు ముగింపు వేడుకలను వైభవం గా నిర్వహించారు. ముందుగా శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి, రాజ్యలక్ష్మి, గోదాదేవి అమ్మవార్లను ప్రత్యేక పూల అలంకరణతో విశేషా పూజలును నిర్వహించారు.రాత్రికి చప్పర సేవా వాహనంలో లక్ష్మీనరసింహస్వామి వార్లు సోమరాజు పల్లి గ్రామానికి పారు వేట ఉత్సవంగా మోత కాపులు మోసుకొని వెళ్లారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఏర్పాటు చేసిన మామిడాకులు పందిరి లో స్వామి వారు భక్తులు కు దర్శనం ఇచ్చారు. ముందుగా పూలు, పండ్లు, టెంకాయలు, ఖర్జాయం సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులు కు అందజేశారు.ఈ కార్యక్రమం లో దేవస్థానం ఈఓ కృష్ణ వేణి, చైర్మన్ పి. మాధవరావు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# దసరా సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం...

-ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి..

-మొదటి రోజుకి 50శాతం మంది విద్యార్థులు హాజరు తప్పనిసరి.

-మూడవ రోజుకి 100 శాతం హాజరు తప్పనిసరి.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్12:** రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో లో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాఠశాలలను పునః ప్రారంభానికి చర్యలు చేపడుతున్న ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి.ఆమె పెన్ పవర్ పత్రికతో మాట్లాడుతూ... దసరా సెలవులు రెండు రోజుల్లో ముగుస్తున్నయి అన్నారు.సోమవారం నుండి పాఠశాలలు యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. కావున అందరు ప్రధానోపాధ్యాయులు పాఠశాలలు తెరిచే రోజుకి 50 శాతం మంది,తర్వాత మూడు రోజుల్లో 100 శాతం విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు,ఆదేశాలు జారీ చేశారు.పాఠశాలల ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ముందుగానే చర్యలు చేపట్టాలని అన్నారు.మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు.ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఏ పాఠశాల నుండి అయినా ఫిర్యాదులు వస్తే వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. విద్యార్థులను పాఠశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించాలని కోరారు.


# ప్రొఫెసర్ సాయిబాబా మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు-కుంచే అంజిబాబు



**గొల్లప్రోలు పెన్ పవర్, అక్టోబర్ 13** మానవ హక్కుల నేత, ప్రముఖ రచయిత, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జి .ఎన్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని ఏఐఎఫ్ టు యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు అన్నారు. పిఠాపురం నియోజకవర్గం, మండల కేంద్రం గొల్లప్రోలు జగనన్న కాలనీలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం (ఎపి ఆర్సిసి, అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ(ఎ ఐ ఎఫ్ టి యు)ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీ.ఎన్. సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు

మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో 90% అంగవైకల్యం ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను 10 ఏళ్ల పాటు జైలు అండా సెల్ లో ఉంచి తన ఆరోగ్య సమస్యలను పట్టించుకోకుండా ఎన్నో చిత్రహింసలకు గురిచేసి, మానసికంగా వేధించారన్నారు. కనీసం తన తల్లి చనిపోతే కడచూపు చూడనివ్వలేదని అన్నారు. ఈ దేశంలో పీడిత ప్రజల గొంతై మాట్లాడిన మేధావులను చిత్రహింసలకు గురి చేయడం పరిపాటిగా మారిందని అన్నారు. గతంలో ఆదివాసి హక్కులనేత పాస్టర్ స్టాన్ స్వామి కి కూడా జైలులో బెయిల్ ఇవ్వకుండా ,సరైన వైద్యం అందించకుండా నిర్లక్ష్యం చేయడం వలన చనిపోయాడని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా పీడిత ప్రజల విముక్తి కోసం తన కళాన్ని, గలాన్ని వినియోగించి చనిపోయేంత వరకు పోరాడరన్నారు. ఖైదీల హక్కుల కోసం పోరాటం మొదలుకొని గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మరియు దళిత,ఆదివాసి హక్కుల కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ప్రొఫెసర్ సాయిబాబా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో ఒక రైతు కుటుంబంలో జన్మించి ఢిల్లీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి, ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. ఆయన మరణం ప్రజా ఉద్యమాలకి తీరని లోటని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా మృతి పట్ల ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్ టు యు తదితర ప్రజా సంఘాల తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించి, వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా ఆశయా సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి (ఏ ఐ ఎఫ్ టు యు అనుభందం) డి నారాయణ మూర్తి కేశవరపు వీరన్న గొర్ల శివ బల్ల సోమరాజు వేగిశెట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





## 300 మందికి వైద్య సేవలు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, అక్టోబర్ 13:** రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో ఆదివారం వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ టి.వి.సుబ్బరావు, డాక్టర్ దాసరి ఉమమహేష్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని సుమారు 300మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు. అవసరం అయిన వారికి 53మందికి రక్తపరీక్షలు, 07మందికి థైరాయిడ్ పరీక్షలు, 10మందికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద నేత్రలయం కు చెందిన వైద్యనిపులు కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య శిబిరంలో 65మందికి కంటి పరీక్షలు చేసి 16మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కంటి ఆపరేషన్ నిమిత్తం అయిదుగురిని పరమహంస యోగానంద ఆసుపత్రికి తరలిం చారు. రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు. రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వ హించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, నక్కా చంటి బాబు,వాలంటీర్స్ దాసరి పెద్ద అప్పారావు, అయినం పూడి సూర్య వర్మ సిబ్బంది పాల్గొన్నారు,

# భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ నాగరాణి



**పోడూరు, పెన్ పవర్, అక్టోబర్ 13:**బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో అక్టోబర్ 14,15 తేదీల్లో తేలికపాటి వర్షాలు, 16వ తేదీన భారీ వర్షాలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిహెచ్.నాగరాణి ఆదేశించారు.ఈ నేపథ్యంలో జిల్లాలో వర్షాల ప్రభావానికి గురయ్యే ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

కాలువలు,వరద నీటి మార్గాల పరిశుభ్రత,నీటి నిల్వలు, అడ్డంకులను నివారించడం, వరి పంట సంరక్షణ, మురుగు కాలువల పర్యవేక్షణ, ప్రమత్తంగా ఉండడంపై నిరంతరం పర్యవేక్షణ అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జల వనరుల శాఖ అధికారులు, జిల్లా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని శాఖలు సమన్వయం చేసుకుని అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పెళ్లి ముహూర్తాలు ఫుల్



**ఒంగోలు పెన్ పవర్ అక్టోబర్ 13**

పెళ్లిళ్ల సీజన్ మొదలైంది దసరా నుంచి డిసెంబర్ వరకు పెళ్లిళ్ల ముహూర్తాలు ఫుల్ గా ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ పెళ్లి సందడి మొదలయ్యింది.ఈ సంవత్సరం ఆగస్టు చివర వారం వరకు పెళ్లి ముహూర్తాలు ఉండగా..ఆ తర్వాత నుంచి వివాహానికి అనువైన శుభ ఘడియాలు రాలేదు.అయితే.మధ్యలో సుమార్ 40 నుంచి 45 రోజులు గ్యాప్ వచ్చింది. ఇప్పుడు మరోసారి పెండ్లి ముహూర్తాలు వచ్చేశాయి. అక్టోబర్ 5వ తారీఖు నుంచే వివాహానికి శుభ ఘడియలు మొదలయ్యాయి.దీంతో.. మరోసారి పెళ్లి భాజాలు మోగనున్నాయి.అయితే.. ఈసారి వరుసగా మూడు నెలల పాటు వరుసగా మంచి ముహూర్తాలు వస్తున్నాయి. దీంతో పెళ్లిళ్లు కూడా అదే స్థాయిలో ఉండనున్నట్టు పంతులు చెప్తున్నారు. గత ఐదేళ్లలో 3 జిల్లాల్లో జరిగిన వివాహాలతో పోల్చితే అత్యధికంగా ఈ మూడు నెలల్లో దాదాపు 5 వేల పెళ్లిళ్లు జరగనున్నట్టు ఫంక్షన్‌హాళ్ల నిర్వాహకులు చెబుతున్నారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్‌లు కూడా పెరిగాయని పేర్కొంటున్నారు.అక్టోబర్ నెలలో పెళ్లిళ్లు,గృహ ప్రవేశాలు,ఉపనయనాలు, తదితర శుభకార్యాలకు చాలా అనుకూలంగా ఉందని తెలంగాణ అర్చక సంఘం కన్వీనర్ శ్రీరంగం గోపీ కృష్ణమాచార్యులు వివరించారు.అయితే..ఈ పెళ్లి ఘడియలు రేపటి నుంచే.. అంటే దసరా పర్వదినమైన అక్టోబర్ 12వ తేదీ నుంచే మొదలవుతున్నాయి. దీంతో ఒక నెల ముందు నుంచే పెళ్లిళ్ల కోసం ఫంక్షన్‌హాళ్లు.బ్యాంకెట్ హాళ్లకు బుకింగ్‌లు మొదలయ్యాయి.ముఖ్యంగా.అక్టోబరు 12వ తేదీతో పాటు..13, 16, 20, 27 కాగా.. నవంబర్‌లో 3, 7, 8, 9, 10, 13, 14, 16, 17 తేదీల్లో మంచి ముహూర్తాలుండగా ఇక డిసెంబర్‌లో అయితే.. 5, 6, 7, 8, 11, 12, 14, 15, 26 తేదీల్లో పెళ్లికి మంచి ఘడియలున్నట్టు పురోహితులు చెప్తున్నారు. ఇలా మూడు మాసాల్లో కలిపి సుమారు 25 రోజుల పాటు మంచి ముహూర్తాలు ఉన్నట్టు పంతుళ్లు చెప్తున్నారు. పెద్దఎత్తున పెళ్లిళ్లు జరిగే అవకాశం ఉండటంతో.. భాజా భజంత్రీలు,బ్యాండ్,డీజేలతో పాటు డెకరేషన్,కేటరింగ్ వారికి తీరిక లేకుండా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంది. దసరాతో మొదలయ్యే శుభకార్యాలు కొత్త ఏడాది వరకు వరుసగా జరుగనున్న నేపథ్యంలో అటు బట్టలు దుకాణాలు,బంగారం దుకాణాలు కస్టమర్లతో కళకళలాడనున్నాయి. ఒకటేమిటీ..కిరాణా దుకాణాల నుంచి మొదలు వాహనాలు కిరాయిల వరకు మార్కెట్‌లో అందరికీ మాంచి గిరాకీ ఉండనుంది.

# అంగరంగ వైభవంగా అత్యంత ఘనంగా ముగిసిన శ్రీదేవి శర న్నవరాత్రోత్సవ సంబరాలు

## అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు





**చీరాల, అక్టోబర్ 13,పెన్ పవర్**

చీరాల సంత బజారు లోని, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో,దేవ స్థాన కమిటీ అధ్యక్షులు గుం టూరు మాధవరావు పర్యవేక్ష ణలో, కమిటీ సభ్యుల సహకారంతో, శ్రీదేవి శరన్నవరాత్రోత్స వాలను, అత్యంత భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహిస్తు న్న ఉత్సవాలు, ఈనెల మూడ వ తేదీ నుండి ప్రారంభమై, 13 వ తేదీతో అంగరంగ వైభవంగా ముగిసాయి.బాలభోగ ఉభయ దాతలైన కూర్మాలవారు, కంకణదారులుగా కూర్మాల మహే ష్, రాజ్యలక్ష్మి లు వ్యవహరిం చి, ప్రత్యేక పూజలు చేయగా, అమ్మవారి పుట్టింటి గోత్రికులు గొడవర్తివారు పసుపు, కుంకు మలను అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఈ నెల 3 వ తేది కలశ శోభా యాత్ర, శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ విఘ్నేశ్వరస్వామి గానామృత కళ్యాణం, 4న బాలభోగ ఉభ య దాతల పూజా కార్యక్రమ ము, 5న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణము, 6న హను మాన్ చాలీసా పారాయణం, 7 న హనుమాన్ సుందరకాండ పారాయణం, 8న వారాహి అమ్మవారి ప్రత్యేక పూజ, శా ఖాంబరీ గా అమ్మవారి అలంక రణ, 9 న సరస్వతీ అమ్మవారి మూలా నక్షత్రం ప్రత్యేక పూజ లు, బాల బాలికలచే ప్రత్యేక పూజలు, 10న అమ్మవారి సహస్రనామ కుంకుమార్చన, అమ్మవారి పూలంగి సేవ, కోలాట ప్రదర్శన, 11న శ్రీ వాస వీ సహస్రనామ కుంకుమార్చ న, వార్షిక ఉభయదాతలచే హారతుల సేవ,12న జ్ఞాన ప్ర సూనాంబ సమేత శ్రీ రామలిం గేశ్వరస్వామి వారికి, దేవతా మూర్తులకు అభిషేకం,సాయం త్రం విజయదశమి, పార్వేట మహోత్సవం, అమ్మవారి గుడి ఉత్సవము,13వ తేది కూర్మా ల వారి పూర్ణాహుతి కార్య క్ర మం, సమారాధనతో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ మహోత్స వాలు అత్యంత వైభవంగా ముగిశాయి. అమ్మవారి దేవీ నవరాత్రులకు గాను, వస్తు రూపేణా, ధనరూపేణా సహ కరించిన దాతలకు, దేవస్థానం తరుపున, శ్రీ వాసవీ కన్యకాప రమేశ్వరి అమ్మవారి దేవస్థాన కమిటీ అధ్యక్షులు గుంటూరు మాధవరావు ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు.

# కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే సంస్థ ధ్యేయం-అంకెం సురేష్





**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 13:**ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలు విరిగి మేజర్ సర్జరీ జరుగగా వైద్య, మెడిసిన్ ఖర్చులకు, కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం గ్రామ వాసి కాపెల్లి శ్రీనివాస్ కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేసిందని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈయన చిన్నప్పటి నుంచి పోలియోతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కష్టాలు, బాధల్లో ఉన్నవారికి సాయం అందించడమే మానవత ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు. మానవతావాదులు మరింతమంది ముందుకు వచ్చి ఈ వ్యక్తికి సహాయం చేయుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంస్థ తరపున ఉచితంగా అందించే ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంస్థ జిల్లా సభ్యుడు సాయన సుబ్బారావు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, 600 ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, తుంపూడి నాగ భూషణ గుప్తా, చెరుకు ఆంజనేయులు, కొయ్య నాగరాజు, అడదాడి వెంకటేష్, అనిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.


# అంతర్ జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసిన గండేపల్లి పోలీసులు



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, అక్టోబరు 13:** బంగారు వస్తువులు కనిపించకపోవడంపై ఈనెల 11వతేదీన గండేపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

అయితే కేసు నమోదైన 24 గంటల్లోనే జగ్గంపేట సీఐ వైఆర్ కే శ్రీనివాస్ నేతృత్వంలో గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు చేసి కేసు చేధించి అంతర్ జిల్లాల దొంగల ముఠాను అరెస్టు చేశారు. దీనిపై శనివారం సాయంత్రం గండేపల్లి పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ శివనాగబాబు వివరాలు వెల్లడించారు. ఈనెల 7వతేదీన విశాఖపట్నంకు చెందిన మొల్లేటి సుగుణ తన ఇద్దరు పిల్లలతో కలిసి ఏలేశ్వరంలోని తన అక్క ఇంటికి వచ్చి అక్కడి నుంచి తన అమ్మమ్మ ఊరు గండేపల్లి మండలం మురారి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. ఈసమయంలో ఆటోలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె బ్యాగులో ఉన్న బంగారు వస్తువులను దొంగలించారు. ఆమె ఇంటికి వెళ్లి బ్యాగు తెరిచి చూడగా అందులో బంగారు వస్తువులు కనిపించక గండేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. వెంటనే అప్రమత్తమై సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా పెట్టి ఈనెల 12వతేదీన మురారి శివారున అంతర జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. అనకాపల్లి జిల్లా మాడుగులకు చెందిన రావుల దుర్గ, మేరకనపల్లి వెంకటేశ్వరరావు, విజయనగరం జిల్లా కొత్తవసలకు చెందిన గంటా రేవతి, అనకాపల్లి జిల్లా గొట్లం కె.కోటపాడుకు చెందిన రావుల వసంత, తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంకు చెందిన నాగులూరి శివపార్వతిను అరెస్టు చేశామన్నారు. వీరిపై గతంలో పాత కేసులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ.5లక్షలు విలువైన 100 గ్రాముల బంగారపు ఆభరణాలు, టాటా ఇండిగో సీఎస్ కారు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసును త్వరితగతిన చేదించిన జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు, ఏఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది వీరబాబు, బాషా, సూరిబాబును ఉన్నతాధికారులు అభినందించారు.

# శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకున్న పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 13** శ్రీ జగదాంబ అమ్మ వారిని దసరా పండుగను పురస్కరించుకొని పోలవరం ఎమ్మెల్యే చి రి బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఆహ్వాన మేరకు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులైన జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలకు పండుగను పురస్కరించుకొని అభినందనలు తెలిపారు. పోలవరం నియోజవర్గ ప్రజలు అమ్మ వారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము ,ఉత్సవ కమిటీ చైర్మన్ కొండపల్లి ప్రసాద్, జనసేన సీనియర్ నాయకులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కమిటీ ఉపాధ్యక్షులు సిరి శ్రీను, సభ్యులు కోల ధర్మరాజు, పాలజీ దుర్గాప్రసాద్ ,కలపర్తి శ్రీను, అర్చకులు ప్రసాదు, చిరంజీవి శర్మ తదితరులు పాల్గొన్నారు.


# చర్చి నిర్మాణానికి రూ. లక్ష విరాళం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 13:** మండలంలోని వెంకట్రావుపాలెంలో చర్చి నిర్మాణానికి వైసిపి రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డి రఘురాం నాయుడు లక్ష రూపాయలు ప్రకటించారు. తొలుత గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత 30వేల రూపాయలు వారికి అందచేశారు. మిగిలిన 70 వేలు త్వరలోనే అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ చర్చికి సంబంధించి ఎటువంటి సహకారం కావాలన్న తాను ఉన్నానని హామీ ఇచ్చారు. ఆ యేసుక్రీస్తు కృప వలన తనకు విరాళం అందించే అవకాశం రావడం ఎంతో అదృష్టమన్నారు. యేసుక్రీస్తు కృపతో ఎల్లప్పుడూ ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, ఎంపిపి పి.శేషులత, మాజీ కొప్పులవెలమ కార్పోరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, సర్పంచ్ లు ఎలిపే గాంధీ, చుండ్రు శ్రీనుబాబు, ఆర్.లక్ష్మణరావు, ఎంపీటీసీలు దారపురెడ్డి శ్రీనివాస్, మార్లపూడి సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ రాపాక వెంకటేశ్వరరావు, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చిన్నం సురేష్, కన్నుబోయిన కృపావరం, ఉర్ల నవీన్, కె.సతీష్, జి.సురేష్, వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్, సుమతి శ్రీను తదితరులు ఉన్నారు.


# మోటార్ సైకిల్ ఢీకొని వృద్ధుడు మృతి

## - తీరంలో జోరుగా అక్రమ మద్యం అమ్మకాలు - పట్టించుకోని అధికారగణం



**కాట్రేనికోన, పెన్ పవర్, అక్టోబర్ 13:**మోటార్ సైకిల్ ఢీకొట్టిన ప్రమాదంలో కాట్రేనికోన మండలం,పల్లం శివారు గోపాలరావు పేటకు చెందిన అయితా బత్తుల స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం మధ్యాహ్నం స్థానికంగా రోడ్డుపై నడిచి వెళ్తున్న స్వామిని వెనుక నుండి మోటర్ సైకిల్ వేగంగా వచ్చి.ఢీకొట్టడంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. పల్లం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తప్ప తాగి మోటార్ సైకిల్ పై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు నమోదయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా దసరా సందర్భంగా యానాం నుండి వచ్చిన అక్రమ మద్యంతీర గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్ముతుండడంతో ప్రమాదాల సంభవిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. బహిరంగ అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్న ఎక్సైజ్, పోలీస్ అధికారులు తమకెందుకులేఅని పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు అని, స్థానిక అధికారులకు ముడుపులు అందుతున్నాయని ఆరోపిస్తున్నారు. యానాం నుండి వీరబాబు అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలించి తీర గ్రామాలలో అమ్మకాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. లక్షలాది రూపాయలకు వేలం పాట పాడుకుని తీర గ్రామాల్లో అక్రమ మద్యం షాపులు నిర్వహిస్తుండడం అందరికీ తెలిసిందే. యానం అక్రమ మద్యం అమ్మకాలు నిరోధించి గ్రామాల్లో కొట్లాటలు, ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు

# పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 13:**గోపాలపురంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వాచ్ మెన్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన మర్రి వెంకట్రావుకు ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈయనకు సోదరుడు వరుస అయిన పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, కుమారి దంపతులు పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని, మర్రి వెంకట్రావు, వెంకటరత్నం దంపతులను పూలమాలలు, శాలువాతో సన్మానించారు. తిగిరిపల్లి సుబ్బారావు, తిగిరిపల్లి కుటుంబరావు, తిగిరిపల్లి పెద్ద సుబ్బారావు, పసలపూడి ఏసురత్నం తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

# నేడు ఎమ్మెల్యే బొలిశెట్టి పర్యటన



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 13:**స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సోమవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. సోమవారం ఉదయం 11 గంటలకుమండల కేంద్రమైన పెంటపాడులోని ఊర చెరువుకు నూతనంగా నిర్మించిన ర్యాంపులను ప్రారంభించి, సీసీ డ్రైన్ల నిర్మాణాలకు సొక్కు సా పని చేస్తారు. అదేవిధంగా పదకొండునరకు పెంటపాడు మండలంలోని ఆకుతీగపాడు గ్రామంలో సిసి డ్రెయిన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు.సాయంత్రం మూడు గంటలకు పట్టణంలోనిమారిశెట్టి ఫంక్షన్ ప్లాజాలోఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కూటమి ఉమ్మడి నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొంటారు.

# అయ్యప్ప ఆలయంలో అన్నదానం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, అక్టోబర్ 13:**మండలంలోని పడాలలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం ఈ నెల 13 నుండి నవంబర్ 13వ తేదీ వరకు కొవ్వూరు గాంధీ రెడ్డి, హేమ మిత్ర నర్సారెడ్డి జ్ఞాపకార్థం గాంధీ రెడ్డి సతీమణి అమ్మాజీ అన్నదానం నిర్వహిస్తు న్నారు. ఈ సదవకాశాన్ని అయ్యప్ప మాలదారులం దరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ గ్రంధి సత్యనారాయ ణ, నిమ్మల బాబ్జి, ద్వారంపూడి దేవరాజు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, వెన్న స్వామి, కాళ్ల త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండాలి

## -జగ్గంపేట ఎస్ఐ రఘునాథరావు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబరు 13:** ఆటోలు, బస్సులు, ఇతర వాహనాల్లో ప్రయాణాలు చేసే సమయాల్లో ప్రయా ణీకులు అప్రమత్తంగా ఉండాలని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాథరావు అన్నారు. ఆదివారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ప్రయాణాల్లో ముఖ్యంగా మహిళలు బంగారు వస్తువులు, ఇతర వాటిని జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఇటీవల దొంగలు ముఠాగా ఏర్పడి కుటుంబం మాదిరి ప్రవర్తిస్తూ ప్రయాణీకులతో కలిసిపోతున్నారు. ఇదే సమయంలో అదును చూసుకుని ప్రయాణీకులకు తెలియకుండా నేర్పుగా చోరీకి పాల్పడుతున్నారు. వారి పని పూర్తయ్యాక దారి మార్గంలో దిగి వెళ్లిపోతుంటారన్నారు. ప్రయాణీకులు తమ చుట్టూ ఉండే వారిని గమనించాలని, వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని, ఫోన్లో నిమగ్నం అయిపోకూడదని, అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రఘునాథరావు సూచించారు.

# ఎమ్మెల్సీ కి వార్నింగ్ ఇచ్చిన ఎమ్మెల్యే



**వై రామవరం/ అడ్డతీగల,పెన్ పవర్, అక్టోబర్ 13:** టిడిపి కార్యకర్తలపై దాడి చేసి గాయపరిస్తే సహించేది లేదని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఎమ్మెల్సీ ఆనంద బాబు పై నిప్పులు చెరిగారని రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి ఆదివారం పత్రికా ప్రకటన వెలువడింది . వైసీపీ కార్యకర్తల చేతిలో గాయపడి అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డి.భీమవరం గ్రామానికి చెందిన చెక్క అప్పారావు రెడ్డిని ఎమ్మెల్యే ఆదివారం పరామర్శించారు. అతనికి అందుచున్న వైద్యంపై డాక్టర్లను ఆరా తీశారు. ఈ దాడిలో పాల్గొన్న వైసీపీ రౌడీలను చట్టపరంగా అందరిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారునరని తెలిపారు.

# ఆడపిల్లల రక్షణ అందరి బాధ్యత : ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం. లక్ష్మి

## - అవగాహన ర్యాలీలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్స్ కార్యకర్తలు




**టి.నరసాపురం, పెన్ పవర్, అక్టోబరు13:**సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్న నేరాల నుండి వారిని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎం. లక్ష్మి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్తానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ జి. సునంద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లు ఎం. లక్ష్మి, జి. ఉషారాణి లు మాట్లాడుతూ 18 సంవత్సరముల లోపు పిల్లలపై జరుగుతున్న హింస నుండి వారిని రక్షించాలన్నారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు జరుగుతున్నాయని బాల్య వివాహాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ప్రతి కుటుంబం లో బాలురతో సమానంగా బాలికలను కూడా చదివించాలని వారు ఎంతవరకు చదివితే అప్పటివరకు చదవనివ్వాలన్నారు. బాలీకలకు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు.అనంతరం బాలికలు అంగన్వాడి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై వి.రామన్నపాలెం గ్రామస్తులకు అవగాహన..

## దేవీపట్నం ఎస్సై కే.షరీఫ్.



**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్13:** మండలంలో వి.రామన్న పాలెం, గ్రామాన్ని దేవీపట్నం ఎస్సై కే.షరీఫ్ సందర్శించారు. గ్రామస్తులతో మమేకమై గంజాయి సైబర్ మోసాలు మరియు కల్తీ మద్యం నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ...సైబర్ నేరాలపై ప్రజలు,విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి.టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు డబ్బు లు దోచుకుంటున్నారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు,ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు.ఫోనలలో ఓటీపీ,ఓఎల్ఎక్స్,పేటీఎం, ఫోనపే,కేవైసీలను,అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు.మండలంలో నాటుసారా తయారీ, కోడిపందాలు,జూదం,వంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టినట్లు అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాచ్చరించారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగి నట్లు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తానని,సమాచారం ఇచ్చిన వారిని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.